
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 24 అక్టోబర్ 2024



## డ్రగ్స్ నిర్మూలనకై విద్యార్థి యువత ముందుకు రావాలి.



5

### ఉద్యోగులు నిశ్చింతగా విధులు నిర్వహించేలా

# పిల్లల సంరక్షణ ఉండాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కలెక్టరేట్‌లోని ఉద్యోగులు తమ పిల్లల్ని అప్పగించి విధులు నిశ్చింతగా, సమర్థవంతంగా నిర్వహించే విధంగా క్రచే సెంటర్ లో పిల్లల సంరక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా కలెక్టరేట్ లోని క్రచే సెంటర్, ఫీడింగ్ రూం, ఉద్యోగుల భోజన గదులను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు క్రచే సెంటర్ లో ఆహ్లాదంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువులు, క్రచే సెంటర్ కు అవసరమైన సామగ్రి ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రచే సెంటర్ లో పిల్లల సౌకర్యార్థం ఏసీ ఏర్పాటు - మిగతా7లో

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- నిందితుల నుంచి 3.3 కిలోలు వెండి స్వాదీనం.
- దొంగిలించిన నగదు1.లక్ష 50. వేల రూపాయలు.
- ఇత్తడి కరిగించగా వచ్చిన నగదు 20,000/-
- దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ 220.టూవీలర్లు 2.
- నిందితులు ఆరుగురిని రిమాండ్ కు తరలింపు



**సత్తుపల్లి అక్టోబర్23 ప్రజా జ్యోతి.**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో వరుసగా పలు దేవాలయాలలో చోరీలకు పాల్పడుతూ,వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దొంగతనానికి ప్రయత్నిస్తుండగా అనుమానంతో స్థానికులు పోలీసులకు - మిగతా3లో

## రైల్వే ట్రాక్ మూడో లైన్ సర్వే ...మున్సిపల్ కమిషనర్

2



# రైల్వే ట్రాక్ మూడో లైన్ సర్వే ...మున్సిపల్ కమిషనర్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శానిటేషన్,ఇంజనీరింగ్ విజిట్ లో భాగంగా 36,37 డివిజన్లో రైల్వే ట్రాక్ మూడో లైన్ సర్వే అండ్ నిర్మాణ పనులను ఎలా చేస్తున్నారు. ట్రాక్ విస్తరణ కోసం ఎంత భూమిని సేకరించారు.కాంక్రీట్ వాల్ ఎన్ని మీటర్ల దూరంలో నిర్మిస్తున్నారు.అనేది పరిశీలించడం జరిగినది.రైల్వే ట్రాక్ కింద నుంచి వెళ్తున్నటువంటి డ్రైన్లలోకి ఏ డివిజన్లో నుంచి డ్రైన్ వాటర్ ఆ డ్రైన్ కి వస్తున్నదనది,వర్షం పడినప్పుడు వచ్చే వాటర్ కి ఈ డ్రైన్ సిస్టం సరిపోతుందా లేదా ఈ డ్రైన్ ని ఇంకెక్కడ నుంచి వచ్చే డ్రైన్ లకీ ఈ డ్రైనేజీ కలిపారు. అనేది పరిశీలించడం జరిగినది.క్రైమ్ పోలీస్ స్టేషన్ దగ్గరనుంచి వస్తున్నటువంటి డ్రైన్ వేరే అండర్ పాస్ ద్వారా హెచ్డిఎఫ్సి బ్యాంక్ పక్క నుంచి కొత్త గా పెద్ద డ్రైన్ ని నిర్మించి అక్కడి నుంచి వెళ్లేలా డిజైన్ చేయాలని ఇ ఇ కీ చెప్పారు.అంతే జీవిమాల్ నుంచి వస్తున్నటువంటి వరద నీటి కోసం ఉన్న డ్రైవ్ సిస్టం ని కూడా పరిశీలించి ఆ డ్రైన్ ని కూడా డ్రైన్ వెడల్పు పెంచేలా డిజైన్ చేయాలని అన్నారు వాన పడినప్పుడు వచ్చేటటువంటి నీరు ఎక్కడ ఆగకుండా చూడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఎ డి ఇ , ఎ ఏం సి , ఇ ఇ , తొ కలిసి పర్యవేక్షించరు.

# పోలీస్ శిక్షణ కేంద్రంలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమనిపోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శిక్షణలో భాగంగా పోలీస్ శిక్షణ కేంద్రంలో సివిల్, ఎఆర్ పోలీసులు, మాబ్ ఆపరేషన్–మాక్ డ్రిల్ ప్రాక్టీస్ బుధవారం నిర్వహించారు. విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందకి వివరించారు. తొలుత ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించండి ....మున్సిపల్ చైర్మన్.



సత్తుపల్లి అక్టోబర్23 ప్రజా జ్యోతి. : మున్సిపల్ సాధారణ సమావేశంలో భాగంగా, బుధవారం మున్సిపల్ కార్యాలయంలో 43 వ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మాట్లాడుతూ వార్డులలో ప్రత్యేక శానిటేషన్ ఏర్పాటు చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి,పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా పట్టణంలో ప్రజలను కుక్కలు బెడద ఎక్కువగా ఉంది కాబట్టి దానిపై దృష్టి సారించి ఇబ్బంది లేకుండా చూడాలని, త్రాగునీటి సౌకర్యం ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. అధికారులు, వార్డు కౌన్సిలర్లు అప్రమత్తంగా ఉండి ,ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా,మంచి సౌకర్యాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవిబాబు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి,వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్,సిబ్బంది పాల్గొన్నారు.

# బెటాలియన్ లో వ్యాసరచన పోటీలు.



సత్తుపల్లి అక్టోబర్23 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని గంగారంలో 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ అధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ డే దినోత్సవాలలో భాగంగా బెటాలియన్ లొ వ్యాసరచన బుధవారం పోటీలను నిర్వహించినారు. బెటాలియన్ సిబ్బంది, మరియు అధికారులు ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. చటర్జీ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరములాగే అక్టోబర్-21 నాడు పోలీసు అమరవీరుల దినోస్తవము సంధర్భముగా సిబ్బందికి, మరియు అధికారులకు వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ బెటాలియన్ కమాండెంట్ యస్.డి.రంగారెడ్డి మరియు ఆఫీసర్స్, కానిస్టేబుల్,ఆఫీసర్స్ ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ంండలంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అవకాశాన్ని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, దేవరపల్లి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం చల్లపల్లి గార్డెన్స్ లో జరిగిన చల్లపల్లి రాధమ్మ దశదిన కర్మలో పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

# మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : సెప్టెంబర్ 21 న కొణిజర్ల పోలీస్ స్టేషన్ విధినిర్వహణలో వున్న 2000 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఈ .లోకేష్అకస్మాత్తుగా వచ్చిన గుండెపోటుతో మరణించారు. ఈ నేపథ్యంలో మృతిని కుటుంబ సభ్యులకు ఖమ్మం ఉమ్మడి జిల్లాకు చెందిన తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది తమవంతు 2,00,000/- ఆర్థిక సహాయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందించారు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి అకస్మాత్తుగా దూరమయ్యాడు.ఆయన్నే నమ్ముకున్న ఆ కుటుంబం రోడ్డున పడవద్దని... తోటి మిత్రులు ఆ కుటుంబానికి తాము న్నామని అండగా నిలిచారు. తలా కొంత చేయి వేసి పిల్లల భవిష్యత్తుకు తమవంతు భరోసా కల్పించారు. బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కుటుంబ సభ్యులకు చెక్కు ను అందజేశారు.

# వైద్య విద్యార్థికి 50 వేలు ఆర్థిక సహాయం చేసిన ...మువ్వా.



సత్తుపల్లి అక్టోబర్23 ప్రజా జ్యోతి. : పట్టణం లో గుడిపాడు రోడ్డుకు చెందిన గిరిజన కుటుంబం అయిన,రాజిని ప్రసాదు నాగమణి ల కుమార్తె ఇటీవల నీట్ లో ఉచిత సీటు సంపాదించగా, చదివించు కునేందుకు తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత సరిపోక పోవడంతో, నిరుపేదలు కాగా,ఆర్థిక సహాయ కోసం పలు పత్రికలను ఆశ్రయించడంతో, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి,చదువుకు అయ్యే ఖర్చు 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తెచ్చి, ఆర్థికంగా నిలబడేందుకు తాను ఎప్పుడూ,నా సహాయ సహకారాలు ఉంటాయని, ఎంబిబిఎస్ విద్యార్థిని శివ భార్గవి ని అభినందించారు.

# ప్రొఫెసర్ మొగలారంను కలిసిన మేడి పవన్ దేవాన్ష్..



తల్లాడ, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్): వందేళ్ల చరిత్ర గలిగి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రతిష్ఠాత్మక ఉస్మానియా యూనివర్సిటీకి నూతన వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ప్రొఫెసర్ మొగలారం కుమార్ ని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి పవన్ దేవాన్ష్ బుధవారం కలిశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా గల మాదిగలలో ఎంతో నైపుణ్యాలను కలిగి,అపార అనుభవం ఉండి నిజాయితీగా తమ బాధ్యతలను నిర్వర్తించే అత్యధిక సామర్థ్యం గల వారిలో మొగలారం కుమార్ ఒకరు, ప్రొఫెసర్ కుమార్ ఉస్మానియా విశ్వవి ద్యాలయంలో ఎక్స్యూటీ కౌన్సిల్ మెంబర్ ,డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్, ప్రిన్సిపల్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బ్రాంచ్, యూనివర్సిటీ స్టాండింగ్ కమిటీ మెంబర్, ఇలా వివిధ పదవులు సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మరోవైపు అకాడమిక్ పరంగా తను వ్రాసిన వ్యాసాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం కావడం జరిగింది, వివిధ జాతీయ అంతర్జాతీయ సెమినార్ లలో పాల్గొనడం జరిగింది. జాతీయ రాష్ట్ర స్థాయిలలో ఉత్తమ ఇంజనీర్ అవార్డు ,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా అందుకున్నారు, తనకు ఉన్న అపారమైన అనుభవంతో ఉస్మానియా యూనివర్సిటీ అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలని పవన్ దేవాన్ష్ కోరారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న పలు సమస్యలను వీసీతో చర్చించారు.పెంచిన పీజీ కోర్సుల ఫీజులను తగ్గించాలి. తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

# పాఠశాలల అభివృద్ధి పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

## పాఠశాల అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుకు చర్యలు

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలనిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్, అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 955 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టగా, 801 పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయని, 147 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయని, పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో డి.ఎం.ఎఫ్.టి. క్రింద నిధులు అందుబాటులో ఉన్నాయని, పనుల పురోగతి ప్రకారం వెంట వెంటనే బిల్లుల చెల్లింపు పూర్తి చేస్తామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి ఎంపిడిఓల దగ్గర నిధులు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో సమీక్షలు నిర్వహించి అభివృద్ధి పనులకు సంబంధించిన చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాలలో పాఠశాలల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు, ఎన్ని పనులు పూర్తి చేశాము, చెల్లింపులు ఎన్ని జరిగాయి, మొదలగు అంశాలను ఎప్పటి కప్పుడు రివ్యూ చేసుకోవాలని అన్నారు. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనులు చేసేందుకు ముందస్తుగా అడ్వాన్స్ క్రింద 16 కోట్ల 18 లక్షలు మంజూరు చేశామని, వీటొల్లింపుల వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు.జిల్లాలోని ఎంపిడిఓలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే పనుల కోసం 12 కోట్ల 28 లక్షలు విడుదల చేయగా ఇప్పటి వరకు 6 కోట్ల 49 లక్షల రూపాయలు చెల్లింపు చేయడం జరిగిందని, 4 కోట్ల 49 లక్షల వరకు ఎంపీడీవోలు వద్ద అందుబాటులో ఉన్నాయని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 49 లక్షల నిధులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు.అనంతరం అదనపు కలెక్టర్ మండలాల వారీగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై సమీక్షించి, పనులు త్వరగా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, విద్యాశాఖ ప్రాజెక్ట్ అధికారి రామకృష్ణ, అధికారులు, ఎంపిడిఓలు, ఎం.ఈ.ఓలు, ఇంజనీరింగ్ శాఖల ఈ.ఈ., డి.ఈ., ఏ.ఈలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం లో మోడీ ప్రభుత్వం విఫలం.



## నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి....దండు.

సత్తుపల్లి అక్టోబర్23 ప్రజా జ్యోతి.: కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం చేయటంలో పూర్తిగా విఫలమైందని, నిత్యవసర సరుకులు ధరలు రోజు రోజుకు ఆకాశానంటు తున్నాయని,ధరలు తగ్గించి పేదలను ఆదుకోవాలని, అన్ని రకాల నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా సబ్సిడీపై అందించాలని,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ బుధవారం డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ కాలనీలో జరిగిన సమావేశము లో ఆయన మాట్లాడుతూ, మోడీ పరిపాలన పేదలు, సామాన్యుడని,ఇబ్బంది పెడుతూ కార్పొరేట్ కంపెనీలకు అదాని, అంబానీలకు లక్షల కోట్ల రాయితీలుస్తూ,దేశాన్ని అధోగతపలు చేస్తున్నారని, మతం కులం పేరుతో రాజకీయం చేస్తూ,తెలంగాణ రాష్ట్రంలో కూడా కులాలు, మతాల,మధ్య చిచ్చుపెట్టి అధికారం కోసం ప్రజలను ఇబ్బందులు పెడుతుందని విమర్శించారు. అదేవిధంగా ఎన్టీఆర్ కాలనీలో సింగరేణి వారు చేస్తున్న పనులు నాసిరకంగా నడుస్తున్నాయని, రేకుల స్థానంలో ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎన్టీఆర్ కాలనీ శాఖ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, యువజన సంఘం నాయకులు ఎస్కే హమీద్, అజయ్, మహిళా సమైక్య డివిజన్ నాయకులు ఎస్.కె రంజాన్, బి. ఆయేషా, చెన్నమ్మ, మహేశ్వరి, నాగమణి, రమాదేవి, ఝాన్సీ, లక్ష్మి మాత, లక్ష్మీ, రజిని, శశిరేఖ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ నిర్వహణకు పక్కా చర్యలు




## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

## సమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే

## సమగ్ర కులాల స్థితిగతుల సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాల నిర్వహణకు పక్కా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ బాల మాయదేవితో కలిసి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర కులాల స్థితిగతుల సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో చేపట్టిన సమీక్షకు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ సమగ్ర కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ జరపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమగ్ర కులాల సర్వే చేపట్టిందని అన్నారు. కులగణన కేంద్రం పరిధిలో ఉందని తెలిపారు. బీసీలే కాకుండా మైనారిటీ, ఎస్సి, ఎస్టి మొదలగు అన్ని కులాల సమగ్ర వివరాలకు సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా కమిషన్ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కమీషన్ పర్యటనకు సంబంధించిన వివరాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలని , కమీషన్ పర్యటించే ప్రాంతం, ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడ జరుగుతుందనే వివరాలు, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏ జిల్లా ప్రజలు ఏ సమయంలో రావాలనే విషయమై షెడ్యూల్ నిర్ధారించి ఆ వివరాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని బీసీ కమీషన్ కార్యాలయానికి అనేక వర్గాలు వచ్చి తమ అభిప్రాయాలను అందిస్తున్నారని, అదే విధంగా జిల్లాల్లో ఏ కులం, వర్గాల వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అనుభవాల ప్రకారం జిల్లాల బిసి సంక్షేమ అధికారులు, ఒక నివేదికను కమీషన్ కు అందించాలని అన్నారు. సంచార జాతులు నివసించే ప్రాంతాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వివరణపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా సమాచారం అందించాలని, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు స్టేజిపై కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిసెంబర్ 9 లోపు సంపూర్ణ సమాచారం సేకరించాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించు కోవాలని అన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా బిసి సంక్షేమ అధికారి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నదాంట్లో సేవలు చేయటం సంతోషంగా ఉంది..





## బాలకృష్ణను సన్మానించిన మాజీ సర్పంచ్ సీతారాం రెడ్డి, బాలసౌరి..

తల్లాడ, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్): తనకున్న దాంట్లో సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ నవంబర్ నుంచి తల్లాడలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడే వారికి మందులను ఉచితంగా అందిస్తానని వెల్లడించారు. అనంతరం బాలకృష్ణను గ్రామ మాజీ సర్పంచ్ ఓబుల సీతారాంరెడ్డి, ఉప సర్పంచ్ ముత్తారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి బాల సౌరి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, నాయకులు ధర్మసోత్ దశరద్ నాయక్, బోణాసి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కరపత్ర ఆవిష్కరణ




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మ్మం నగరం నాలుగు ఐదు డివిజన్లో గల మాలలను రేపు జరగబోయే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్, ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, ఖమ్మం నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో 4, 5 డివిజన్ ల మాల మహానాడు కమిటి సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అద్యక్షులుగా గొర్రెముచ్చ రాజుకార్యదర్శి చింతల రవి. ఉపాదర్పులు కొప్పుల రామకృష్ణ వర ప్రసాద్, సలహాదారులు దానయ్య, కనకరత్నం కార్యవర్గ సభ్యులు: నీరుడు రాంబాబు, పిల్లి బాబు, పిల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు సందర్శకులు పెంచేలా చర్యలు



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

బస్ స్టాప్ నుంచి పార్క్ కు మిని బస్ నడిపే ప్రతిపాదన పరిశీలించాలి

వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించారు.కమాండర్ జీపులో సుమారు 4 కిలోమీటర్ల మేర పరిధి గల వెలుగు మట్ల అర్బన్ పార్కులో ప్రయాణించి గోల్డెన్ ఓరియల్ టవర్ ఎక్కి పార్క్ చుట్టుపక్కల కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు పార్కుకు ఎంత మంది సందర్శకులు వస్తున్నారని, ఎంత ఆదాయం సమకూరుతుంది, పార్క్ నిర్వహణకు అవుతున్న ఖర్చు మొదలగు వివరాలను జిల్లా అటవీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పార్క్ లో ఉన్న సౌకర్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో యోగా షెడ్, పిల్లల ఆట స్థలం, రాశీ, కార్తిక నక్షత్ర వనం, ఓపెన్ జిమ్, ల్యాండ్ స్కేప్ గార్డెన్, బటర్ ఫ్లై గార్డెన్, పాండ్, సైక్లింగ్ షెడ్, అడ్వెంచర్ స్పోర్ట్స్, వాచ్ టవర్ లను సరిగ్గా వినియోగిస్తూ సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను ప్రభుత్వ పాఠశాలల పిల్లలు సందర్శించి ఆహ్లాదంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. పార్క్ కు సందర్శకుల సంఖ్య పెంచే దిశగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి పెంచాలని అన్నారు. బస్ స్టాప్ నుంచి వెలుగు మట్ల అర్బన్ పార్క్ వరకు మిని బస్ నడిపే ప్రతిపాదన పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎఫ్.డి.ఓ. వి. మంజుల, ఎఫ్.ఆర్.ఓ. జి. నాగేశ్వర్ రావు, ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎఫ్.ఆర్.ఓ. పి. శ్రీనివాస్ రావు, టీం మెంబర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ల సైకిళ్లు ఢీ ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు



తిరుమలాయపాలెం, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి : రెండు మోటార్ సైకిల్లు అతివేగంగా ఎదురెదురుగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బీరోలు పాఠశాల సమీపంలో బీరోలు గ్రామానికి చెందిన పడిశాల వెంకటేష్, బోళ్ల గణేష్ ఇద్దరూ యువకులు తమ మోటార్ సైకిల్ పై ఎదురు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్రగాయాలు కావటంతో క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనకై విద్యార్థి యువత ముందుకు రావాలి.

## కూసుమంచి ఎస్.ఐ నాగరాజు విద్యార్థులకు పిలుపు.





పాలేరు అక్టోబర్ 23 ప్రజా జ్యోతి : డ్రగ్స్ నిషేధానికై విద్యార్థులు యువత ముందుకు రావాలని కూసుమంచి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు విద్యార్థులకు పిలుపునిచ్చారు బుధవారం మండల కేంద్రంలో గల జలగం వెంగళరావు జూనియర్ ప్రైవేట్ కళాశాలలో ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం విద్యార్థి యువత ఆరోగ్యమే కే కాకుండా తమ భవిష్యత్తుకు కూడా గొడ్డలి పెట్టి లాంటిదని దేశంలో రాష్ట్రంలో విద్యార్థి యువత మానవ వనరులు ఎంతో అవసరమని మానవ వనరులను వినియోగించుకోవడంలో మనందరం ముందుకు రావాలని ఆ క్రమంలోనే మత్తు పదార్థాలైన డ్రగ్స్, గంజాయిలను సేవించవద్దని అవి సేవించినట్లయితే వ్యక్తిగత ఆరోగ్యాలకే కాకుండా దేశానికి కూడా ప్రమాదమేనని విద్యార్థిని విద్యార్థులను చైతన్యపరిచారు. తాను దగ్గరుండి మత్తు పదార్థాలు సేవించినవా రి జీవితాలు ఎలా ఆగమైపోయాయో విద్యార్థులకు కళ్లకు కట్టినట్టుగా ఎస్.ఐ. నాగరాజు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఇంకా డ్రగ్స్ ప్రమాదం గురించి తెలుసుకోవడానికి వివిధ రూపాల్లో సినిమాలలో ద్వారా కూడా చైతన్యం కావచ్చని విద్యార్థులకు సూచించారు. డ్రగ్ లాంటి మత్తు పదార్థాలు ఉత్పత్తి చేసిన రవాణా చేసిన వ్యాపారం చేసిన సేవించిన ఉపేక్షించేది ఉండదని ఏకంగా పది సంవత్సరాల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఎవరైనా డ్రగ్స్ వ్యాపారం చేసిన సేవించిన ఉత్పత్తి చేసిన తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను స్నేహపూర్వకంగా కోరారు. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు ఎస్సైతో మాట్లాడుతూ అటువంటి విషయాలు ఉంటే పోలీసు వారితో పంచుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ విద్యార్థులకు జేవిఆర్ కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి. అధ్యాపకులు విజయ కుమారి. మంగీలాల్. భార్గవ్ .బోటనీ.వీరభద్ర రావు. వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమారాధనను విజయవంతం చేయండి





## జె ఏ సి నాయకుల పిలుపు

## ఉద్యోగులతో పాటు విలేఖరులూ ఆహ్వానితులే

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : నవంబర్ నెల 3వ తేదీన ఖమ్మం లో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి ఇ జె ఏ సి నాయకులు, ఆహ్వాన కమిటీ నాయకులు కోరారు. బుధవారం టి ఎన్ జి ఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సకల ఉద్యోగుల సమారాధన వనసమారాధన కు సంబంధించిన గోడపత్రిక, కరపత్రిలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ప్రాధాన్యత వివరించారు. సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల, మత వనభోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత, కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. ఈకార్యక్రమాలతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో శాస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి సుమారు కనీసం 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నామని అలాగే జె ఏ సి లో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న టీఎన్జీవో ఎస్, టి జి ఓ ఎస్ సంఘాల నాయకులతో పాటు వివిధ ఉపాధ్యాయ, సెర్ప్, కాంట్రాక్టు, రిటైర్డ్, ఉద్యోగ సంఘాల నాయకులు, భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని వివరించారు. ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్, ఉన్నతాధికారుల వరకు సమారాధనలో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరికీ చేరేలా చర్యలుజిల్లాలో ప్రతి ఒక్కరికీ సమాచారం చేరేలా తగిన ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఇందుకు గానూ ప్రతీ మండలం, గ్రామ స్థాయి వరకు గోడపత్రికలు, కరపత్రాలు చేరేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.ఇంచార్జీల నియామకంసమారాధన జరిగే ప్రదేశంలో ఎక్కడా లోపం జరగకుండా ఉండేలా అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించినట్లు చెప్పారు. అతిదుల స్వాగతం, పార్కింగ్, భోజనాలు, అతిథులకు వసతి, సంస్కృతిక విభాగం ఏర్పాట్లు, అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం, నాన్ వెజ్, పూజ వంటి 20రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్లు అయన వివరించారు. దిగ్గజాల రాక.సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగే వనసమారాధనకు వచ్చి ఉద్యోగ కుటుంబాలను ఆశీర్వదించేందుకు గాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ఉమ్మడి జిల్లా కార్పొరేషన్ చైర్మన్ లు, హాజరావుతున్నారని వివరించారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులైన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గారు, కమీషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, జిల్లా డివిజన్, మండల స్థాయి అధికారులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు టి ఎన్ జి ఓస్ నాయకులు కొణిదెన శ్రీనివాస్,టి జి ఓస్ నాయకులు కస్తాల సత్యనారాయణ, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ రెడ్డి, జమ్మి ఎస్ జయపాల్, గుంటుపల్లి శ్రీనివాస్, ఎం వేలాద్రి, ప్రముఖులు వైద్యులు డాక్టర్ బాబురత్నాకర్, జె ఏ సి రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు , వై వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, కె కృష్ణారావు, విజయ్, వాసిరెడ్డి, శ్రీనివాసరావు, కోప్పిసెశెట్టి సురేష్, నాగమల్లేశ్వరరావు, పమ్మి వెంకటేశ్వరరావు, వీరాస్వామి, నాగేశ్వరావు,జి యాదగిరి, మల్లెల రవీంద్రబాబు, ఎం రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, చందాకాని రమణ యాదవ్ , ఆంజనేయులు, శ్రీధర్ సింగ్, బుసా చంద్రశేఖర్, గంగవరపు బాలకృష్ణ, వల్లపు వెంకన్న, ఎర్రా రమేష్, పి ఎం వీరన్న, బి అవినాష్, జె శ్రీను, సి హెచ్ కృష్ణ, కొప్పుల దిలీప్, రుక్మారావు, గుర్రం శ్రీనివాసరావు ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, రవిచంద్ర, సత్యనారాయణ, బిక్కునాయక్, వెంకటేశ్వర్లు, వేణు, లలిత కుమారి, వీణా కుమారి, సుమమాలిని, ప్రమీల, వేణు, లలిత కుమారి, అంజమ్మ, మన్మధరావు, ముఖీద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి పంటలో బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు కంకి నల్లి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి





పాలేరు అక్టోబర్ 23 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలంలోని రాజపేట గ్రామంలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు కంకి నల్లి ఆశించిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పరిశీలించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలోని రైతులకు బ్యాక్టీరియా ఎండాకు తెగులు కంకినల్లి యొక్క లక్షణాలు వాటికి తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ,

ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు.

ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలనీ,పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. కంకినల్లి ఆశించినట్లైతే మొదటగా ఆకులపై నలుపు రంగు మచ్చలు ఏర్పడతాయని, ఆ తర్వాత గింజలపై నలుపు రంగు మచ్చలు ఏర్పడతాయని తెలిపారు. ఈ కంకి నల్లి ఎక్కువగా చిరు పొట్ట దశ నుండి ఈనిక దశ మధ్యలో ఆశించి నష్టం కలగ చేస్తుందని తెలిపారు. దీని నివారణకు స్పైరోమెసిఫెన్ ఒక మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజుపేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్లు, టూవీలర్లు దొంగ అరెస్ట్



పెనుబల్లి, అక్టోబర్ 23, ప్రజాజ్యోతి: వ్యవసాయ విద్యుత్ మోటర్లు , టూవీలర్ దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తిని పెనుబల్లి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు, పెనుబల్లి ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంపలగూడెం మండలం కనుమూరు గ్రామానికి చెందిన షేక్ మౌలాలి, గత కొంత కాలంగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో పలు దొంగతనాలకు పాల్పడుతూ, పెనుబల్లి మండలం ఉప్పల చిలక గ్రామ శివారులో బుధవారం ఉదయం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పెనుబల్లి నుంచి కొత్తగూడెం వెళ్తున్న మౌలాలి యాక్టివ్ పై వెళు తుండగా వివరాలు అడగగా అనుమానాస్పదంతో అదుపులోకి తీసుకొని విచారించగా ఈ నెల 17. వ తేదీ రాత్రి పెనుబల్లి మండలం కొత్త కారాయిగూడెం లో టూవీలర్ దొంగలించానని గతంలో విద్యుత్ మోటర్లు ,టూవీలర్ దొంగతనాలకు పాల్పడినట్లు నేరం అంగీకరించటంతో గతంలోను గంపలగూడెం ,తిరువూరు, విస్సన్నపేట, జి కొండూరు, పలు పోలీస్ స్టేషన్ లో కేసులు నిందితులపై నమోదైనట్లు ఆయన తెలిపారు, నిందితుని వద్ద ఉన్న రెండు బైకులు స్వాధీనం చేసుకుని నిందితుడిని సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కి తరలించినట్లు ఆయన తెలిపారు,.....

# పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. కంచర్ల. జీవన్ రెడ్డి.





పాలేరు అక్టోబర్ 23 ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల పరిధిలోని జుజ్జులరావుపేట గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన దాట్ల ముత్తమ్మ, సంఘబత్తుల బిక్షమయ్య రెడ్డి కుటుంబాలను కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయంగా 25 కేజీల బియ్యాన్ని వారి కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కణతాల నాగయ్య, కైరంకొండ వెంకటేశ్వర్లు (డాక్టర్), దాట్ల కమలమ్మ,పడిశాల మైసయ్య, శేఖర్ రెడ్డి, జిల్లపల్లి ఉప్పయ్య, పడిశాల వినయ్, వేముల కవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వీఆర్ఏ పూజ శాంతమ్మ మృతి



నివాళులర్పించిన తహసిల్దార్ పీవీ రామకృష్ణ

తిరుమలాయపాలెం, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి : మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన పిండిప్రోలు సీనియర్ వీఆర్ఏ పూజ శాంతమ్మ 70 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది మృతి వార్త తెలుసుకున్న తిరుమలాయపాలెం తహసిల్దార్ పివి రామకృష్ణ, ఏ ఎస్ ఓ రామకృష్ణ శాంతమ్మ భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మృతురాలుకు కుమార్తె, కుమారుడు మృతిచెందగా ముగ్గురు కుమార్తెలు కలరు ఈ కార్యక్రమంలో వీఆర్ఏల ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్ కే అజీజ్, కొలిశెట్టి వీరయ్య చంద్రయ్య.కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు నిశ్చింతగా విధులు నిర్వహించేలా పిల్లల సంరక్షణ ఉండాలి

-మొదటిపేజీ తరువాయి



చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచే కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయమునకు రాగానే సంరక్షణ కేంద్రం క్రచే లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లెటప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. క్రచే కేంద్రంలో పిల్లల ఆట వస్తువులు, వారి సంరక్షణకు సిబ్బందిని కేటాయించినట్లు ఆయన అన్నారు. క్రచే సిబ్బందిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రచే సెంటర్ లో ఉన్న చిన్నారి రిషిత ను కలెక్టర్ ఎత్తుకున్నారు. ప్రజావాణికి సమస్యలు తెలిపేందుకు వచ్చే ప్రజలకు తెలిసే విధంగా, వారి సమస్యలు తెలిపేంత వరకు వారి పిల్లలను కూడా క్రచే సెంటర్ లో చూడాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేయు ఫీడింగ్ రూంను పరిశీలించి సూచనలు చేసారు. అవసరమైన ఫర్నిచర్, ఫీడింగ్ రూమ్ లో కలర్ టైల్స్ ఆకర్షణీయంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, డైనింగ్ టేబుల్, చైర్స్, సోఫా, ఏ.సి. ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, లోపలికి మహిళలు వచ్చేందుకు యాక్సెస్ కార్డులు రూపొందించాలని సూచించారు. ఉద్యోగుల భోజన గదిని పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారా లేదా అని, భోజన గదిని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టరేట్ క్లీనింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఏవో అరుణ, పీఆర్ డిఇ మహేష్ బాబు, ఏఇ చిరంజీవి, క్రచే కేంద్ర ఇంచార్జి రాణీ, ఆయా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ నిలిపివేయాలని ఆందోళన





### ల్యాండ్ అక్విజేషన్ డీఈ సంజీవ్ కు వినతి

### పుష్కలంగా నీరు ఉన్నప్పుడు కాల్వ ఎందుకని ప్రశ్నిస్తున్న రైతులు

### విలువైన భూములు ఇచ్చేది లేదంటూ నిరసన

### బాధిత రైతులంతా ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని వెల్లడి

పాలేరు ఆర్ సి అక్టోబర్ 23 ప్రజా జ్యోతి : ఎస్సారెస్పీ స్టేజీ -2 భూ సేకరణ నిలిపివేయాలని బుధవారం రైతులు ఆందోళన చేశారు. కూసుమంచి మండలం చౌటపల్లి లో భూములను పరిశీలించడానికి వచ్చిన అధికారులను కలిసి రైతులు మోర పెట్టుకున్నారు. ల్యాండ్ అక్విజేషన్ డీఈ సంజీవ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 14 సంవత్సరాల కిందటే ఆనాటి పరిస్థితుల దృష్ట్యా కాల్వలకు భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. ఇప్పుడు భక్తరామదాసు ప్రాజెక్టుతో భూములు సస్యశ్యామలంగా మారాయని ఇంకా కాల్వలు ఎందుకని రైతులు ప్రశ్నించారు. మరికొద్ది రోజు సీతారామ ప్రాజెక్టుతో గోదావరి జలాలు వస్తున్న క్రమంలో ఈ కాల్వతో లాభం లేదన్నారు. రైతులు భూములు కొల్పోవడం తప్పితే ఒనగూరే ప్రయోజనం లేదన్నారు. చౌటపల్లి , బచ్చోడు, బీరోలు చెరువులకు పాలేరు రిజర్వాయర్ నుంచి నీరు వస్తుందన్నారు. ఇప్పటికే సాగుకు నీరు పుష్కలంగా ఉందన్నారు. నీరు ఎక్కువై పొలాలు ఊట బారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత భూముల పక్కనే వాగు ఉందని ఇన్ని జలవనరులు ఉన్న తర్వాత కూడా ఎస్సారెస్పీ స్టేజీ -2 భూ సేకరణ చేయడంతో భూములు కొల్పోవాల్సి వస్తుందన్నారు. గతంలో వరంగల్ లో ఎస్సారెస్పీ అధికారులు,ఖమ్మం కలెక్టర్ కు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. అప్పటికి ఇప్పటికి పరిస్థితులు మారాయని నీరు పుష్కలంగా ఉందని భూమిని ఇచ్చేది లేదని కరాఖండిగా చెప్పారు. ఎస్సారెస్పీ కాల్వలతో రెండు పంటలు పండే సారవంతమైన భూములు కొల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరం, రెండెకరాల్లోపు వ్యవసాయభూములు కలిగిఉన్న చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న తాము వీధిపాలవుతామని పేర్కొన్నారు. భూమి పోతే ఎలా బతకాలని తమకు ఆత్మహత్యలే శరణ్య మనివాపోయారు.కాల్వ వలను ఈ ప్రాంత రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవతీసుకొని భూసేకరణను నిలుపుదల చేయాల ని కోరారు. చౌట పల్లి, బంధంపల్లి,బీరోలు గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలు పాటించాలని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, విధ్యుత్ శాఖ డి ఇ తో కలసి బాణసంచా దుకాణాల దారులతో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పోలీస్, మున్సిపల్ , అగ్ని మాపక శాఖలు, విధ్యుత్ శాఖ నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్ఎక్స్ట్రిమిషన్లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.దుకాణదారులు తప్పని సరిగా తమ లైసెన్సులను రెన్యువల్ చేయించుకోవాలని చెప్పారు. బాణసంచా దుకాణదారులు బకెట్లలో ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైన బాణసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.అదేవిధంగా దుకాణదారులు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. నిబంధనలు టపాసుల దుకాణానికి ఆన్లైన్లో పోలీస్ కమిషనర్ కార్యాలయానికి అక్టోబర్ 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి.టపాసుల దుకాణానికి నిర్దేశిత రుసుము చెల్లించాల్సి



ఉంటుంది. విధ్యుత్, ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల ఎన్ఓసి అనుమతి తప్పనిసరి.ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి. ప్రతీ దుకాణం వద్ద ఫైర్ ఎక్స్టెన్షనల్ (అగ్నిమాపక పరికరాలు) తప్పనిసరిగా ఉంచాల. 200 లీటర్ల వాటర్ బ్యారల్ ఉంచాలి. నాలుగు ఇసుక బకెట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఆరు నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి. దుకాణంలో పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు. ల్యాంప్లు, పెట్రోవ న్యాక్స్లు దుకాణాల వద్ద ఉంచరాదు. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి. దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి. గోదాం ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలి దుకాణాలను జనావాసాల మధ్య ఏర్పాటు చేయరాదు.

# కంటి తుడుపు చర్యగా చర్యలు చేపట్టిన పంచాయతీ సిబ్బంది

### ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే పట్టించుకోని అధికారులు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల సమీపంలో చికెన్ షాపులను ఏర్పాటు చేసి వాటి వ్యర్థాలను విద్యా సంస్థల్లోకి వదలడంతో తద్వారా వచ్చే దుర్గంధంతో విద్యార్థులు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆ చికెన్ దుకాణాలను తొలగించాలని కోరుతూ విద్యార్థులు, గ్రామస్తులు జిల్లా ఉన్నతాధికారులకు పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్ వ్యర్థాల దుర్వాసనతో విష జ్వరాలు చర్మవ్యాధులు అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయని విద్యార్థులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై ఆయా పాఠశాల, కళాశాల ప్రధానొపాధ్యాయుల కి ఫిర్యాదు చేశామన్నారు. ఆర్అండ్ బి పరిధిలోని ప్రభుత్వ స్థలంలో గ్రామ పంచాయితి అనుమతులు లేకుండానే దుకాణాలను పెట్టుకుని లక్షల రూపాయల ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. చికెన్ షాప్ లు ఉన్న వద్దనే గ్రామంలోకి వెళ్లే మిషన్ భగీరథ నీళ్లు వదిలే గేట్ వాళ్ళు ఉన్నాయని, అవి కూడా కలుషితమవుతున్నాయని ఆరోపించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు పెట్టి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ సొసైటీ ఆధ్వర్యంలో 70 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభానికి నోచుకోవట్లేదని ప్రభుత్వ స్థలంలో ఎలాంటి రుసుము చెల్లించకుండా లక్షల రూపాయలు దండుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న షాపులను ఖాళీ చేస్తే కొత్తగా



నిర్మించిన కాంప్లెక్స్ లోకి గ్రామపంచాయతీ కాంప్లెక్స్ లోకి షాపులను తరలించడం ద్వారా గ్రామ పంచాయతీకి ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని గ్రామస్తులు తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ పివి.రామకృష్ణ కి ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదు స్వీకరించిన తహసిల్దార్ పివి.రామకృష్ణ దుకాణదారులు కి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని పంచాయితి కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వటంతో పంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టబోతే గ్రామంలో ఉన్న పెద్దమనుషుల దగ్గరికి వెళ్లి కొందరు వారి సమస్యను విన్నవించుకున్నట్లు తెలిసింది ఏమైనా గ్రామపంచాయతీ ఆదాయానికి భారీ గండి పడుతుంది, ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు చామకూరి శరత్, ఎస్ కే పాషా, ప్రశాంత్, జగదీష్, రామ్, నరేష్ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్.

-మొదటిపేజీ తరువాయి

సమాచారం ఇవ్వడంతో,సొమవారం రాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా, బుధవారం సత్తుపల్లి ఏసీపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కల్లూరు ఏసీఫి అనిశెట్టి రఘు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నందిగామ మండలం, పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన ఎల్లబోయిన గోపి, అద్దంకి గురవయ్య, అద్దంకి శివ, ముంగి రాము, ముంగి కృష్ణ,ఏ కిట్టు వీరు తో పాటు బాల నేరస్తుడు, వీరంతా ముఠా గా ఏర్పడి, టూ వీలర్లపై తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసలై మధిర, బోనకల్లు , వత్సవాయి, పలుచోట్ల చోరీలకు పాల్పడుతూ, ఆగస్టు 18 న అచ్చంపేట లో సత్తెమ్మ తల్లి గుడిలో దొంగిలించిన సూత్రాలు, హుండీ లో నగదు,ఆగస్టు 28 వ తేదీ రాత్రి వేంసూరు మండలం వెంకటాపురం దేవాలయం తో పాటు పలు దేవాలయాల్లో దొంగిలించిన హుండీ లో నగదు, వెండి వస్తువులు, కిరీటాలు, సూత్రాలు, కరిగించగా వచ్చిన నగదు 20.వేలు, హుండీలో దొంగిలించిన 1 లక్ష యాభై వేల రూపాయల నగదు, 3.3 కిలోల వెండి, దొంగతనానికి ఉపయోగించిన 220 పల్సర్ బైక్ లు 2 ను స్వాధీనం చేసుకొని నిందితులు ఆరుగురిని సత్తుపల్లి కోర్టులో హాజరపరిచి రిమాండ్ కు తరలించారు. గతంలో వీరి పై పలు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదైనట్లు ఏసిపి రఘు తెలిపారు, ఈ కేసు ను అత్యంత చాకచక్యంగా విచారణ జరిపి నిందితులను రిమాండ్ కు తరలించిన సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య, పెనుబల్లి ఎస్ఐ వెంకటేష్ ,వేంసూర్ ఎస్సై వీరప్రసాద్, పోలీస్ సిబ్బందికి ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ సిబ్బందికి రివార్డు అందించి, అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నా సొంత ఇళ్లు లాంటిది

**పార్టీ ఫిరాయింపులకు మొదటి నుండి వ్యతిరేకిస్తున్నా..**

**ప్రస్తుత పరిణామాలపైనే అసంతృప్తి...**

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**జగిత్యాల :** కాంగ్రెస్ పార్టీ నా సొంత ఇళ్ళు లాంటిదని, కాంగ్రెస్ పార్టీ మీద నాకు ఎలాంటి కోపం లేదని ప్రస్తుత జరుగుతున్న పరిణామాలపైనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.రెండు రోజుల క్రితం దారుణంగా హత్య గురైన జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారు గంగారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన నివాసంలో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఓదార్చారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూనేను మొదటి నుంచి పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకిస్తూ వస్తున్ననని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనా అనుభవం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని చెబుతూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే సస్పెండ్ చేయాలనిట్టంలో ఉందనిచట్టంలో ఉన్న కొన్ని లొసుగులను కొందరు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫిరాయింపులకు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీతో ఉందనిఅలాంటప్పుడు ఇతర పార్టీల వాళ్లని చేర్చుకోవడం దేనికని ఆయన ప్రశ్నించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం మూలంగా ఆ నియోజకవర్గాల్లోని కరుడు గట్టిన కాంగ్రెస్ క్యాడర్ లో అయోమయం నెలకొందని దీంతో 10 ఏళ్ళు ప్రతిపక్షంలో ఆపార్టీ నాయకులతో పోరాటం చేసిన వారికి పార్టీ ఫిరాయింపుల వల్ల ఇబ్బందులు ఎదరవుతున్నాయని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

## అంబర్ పేటలో దారుణ హత్య

**హైదరాబాద్ :** అంబర్ పేట్‌లో దారుణం జరిగింది. వృద్ధ దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవిని దారుణంగా హత్య చేశారు దుండగులు. వీరి కుమార్తెలు ఇద్దరూ అమెరికాలో స్థిర పడ్డారు. దీంతో వీళ్లు ఒంటిరిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు.. వాళ్లద్దరిని దారుణంగా నరికి చంపారు. ఈ ఘటన మూడు రోజుల క్రితం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా అంబర్ పేట్ సాయిబాబా నగర్‌లో హత్యకు గురైన వృద్ధ దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అంబర్ పేట్ సాయి బాబా నగరంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారు. కానీ ఇటీవల లింగారెడ్డి, ఊర్మిళా దేవిని పట్టపగలే అతి దారుణంగా చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రతి మనిషినీ.. ఈ జంట హత్య కలిచివేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే..లింగా రెడ్డికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లోని అనేక చోట్ల 10 లక్షల సీసీ కెమరాలు ఏర్పాటు చేయడం జరిగింది. బస్తీ, బస్తీకి సీసీ కెమరాలు పెట్టాం అన్నారు. అలాగే శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీపడలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తమ హయాంలో పోలీసులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి పని చెయ్యండని చెప్పామన్నారు. శాంతి భద్రతలు బాగుంటే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ తెలిపారు. ఇప్పటి వరకూ లింగారెడ్డి, ఊర్మిళ జంట హత్య కేసును పోలీసులు చేదించలేకపోయారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డే అంటున్నారు. హోంశాఖ మంత్రిని నియమించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నా అని.. కేటీఆర్ అన్నారు.పోలీస్‌లను తమ మీద, అశోక్ నగర్‌లో చదువుకునే పిల్లలు .

## ముత్యాలమ్మ ఆలయం పున: ప్రతిష్ఠ

**హైదరాబాద్ :** తెలంగాణ గంగా జమునా సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ఎవరూ దేవాలయాలపై రాజకీయాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. దైవాన్ని మతాల ప్రాతిపదన విభజింవద్దని హితవు పలికారు.చారిత్రాత్మకమైన హైదరాబాద్ నగరం మత సామరస్యతకు, సర్వమతాల సంరక్షణకు ఆలవాలంగా ఉండి, గంగా జమునా తెహజీబ్‌ను కాపాడుకుంటూ వస్తుందని తెలిపారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ విగ్రహా ధ్వంసం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్నదని అన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే నిందితున్ని అరెస్టు చేశామని గుర్తు చేశారు. నిందితునికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సర్కారు చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనలో కొంతమంది అల్లరి మూకలు చేరి, మత సామరస్యతకు భంగం కలిగేలా చేస్తున్నారన్నారు సురేఖ. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదని సూచించారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టిందని వివరించారు. సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్టు తెలిపారు. నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. మిగతా పార్టీల మాదిరి తాము గుడులపై, ప్రజల నమ్మకాలపై రాజకీయాలు చేయదలుచుకోలేదని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించాలని ఆదేశించినట్టు మంత్రి సురేఖ వెల్లడించారు.

## హైకమాండ్ ఆదేశాలతో పార్టీలో చేర్చుకున్నాం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎమ్మెల్యేల చేరికలకు తమ పార్టీ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని చెప్పారు. ఇక జగిత్యాల కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రతిష్ఠకు ఎక్కడా భంగం వాటిల్లకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడామని పేర్కొన్నారు.ఘటనపై విచారణ జరుగుతోం దని, అన్ని విషయాలు త్వరలోనే వెల్లడవుతాయన్నారు. ఈ మేరకు ఘటన జరిగిన వెంట నే తాను జీవన్‌రెడ్డితో మాట్లాడానని, ఆయన ఆవేదనతో మాట్లాడుతున్నారని మహేష్ గౌడ్ వివరించారు. మరోవైపు కొత్తగా వచ్చిన నాయకులు, పాత నాయకులతో కలిసిపో వాలని ఆయన సూచించారు. ఈ సమస్య ఒక్క జగిత్యాలలోనే కాకుండా మరికొన్ని ప్రాం తాల్లో ఎదురవుతోందన్నారు. తొందర్లోనే చక్కదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

## కుంగిన డ్రైనేజ్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి భారీగా నాలా రోడ్డు కుంగిపోయింది. గోషామహల్‌లో దారుసలామ్ నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డు లో ప్లైవుడ్ దుకాణాల ముందు రోడ్డు కుంగిపోయింది. రోడ్డు కూలిపోయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో కుప్పకూలిపోయింది. మంగళవారం రాత్రి 2గంటల ప్రాంతంలో ఇది జరిగింది. అర్ధరాత్రి సమయం కావడంతో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శివరేజ్ పెద్ద నాలా అతిపూరాతనమైనదని స్థానికులు చెప్తున్నారు. ప్రస్తుతం కుంగిన ప్రదేశానికి 200వందల మీటర్ల దూరంలో గతంలో కూడా నాలా రోడ్డు డ్రైనేజ్ లో కూలిపోయింది. 2022 డిసెంబర్‌లోనూ ఈ మార్గంలో నాలా కూలిపోయిన ఘటన చోటు చేసుకుంది.